



# ఎదగలేని మనసు

పి.వి.ఆర్. శివకుమార్

కిటికీకి ఉన్న ఖాన త్రుటంలోంచి సాయంకాలపు నీరెండ గళ్ళు గళ్ళుగా పడుతూంది గదిలో. వెంటిలేటర్ గూట్లో పిచికలు రెండు చేరి కిచకిచలాడుతూ గడ్డి పరకలు నేలమీదికి రాలుస్తున్నాయి. పక్కవాటా వంటింట్లోంచి ఏదో ఉడికిన గుర్తుగా కుక్కర్ శబ్దం. గలగల లాడుతూ గ్లాసుల చప్పుడు. గట్టిగా ఆడవాళ్ళ గొంతులు.

బద్ధకంగా మంచంమీదే పత్తిగిల్లాడు ప్రకాశం. ఆ పక్కకి తిరగటంలో నీరెండ చారలు సరిగ్గా అతడి ముఖంమీద పడ్డాయి. కళ్ళు తెరిచి, ఒక్కసారి చికిలించి, కాస్త కిందికి, ఎండపడని భాగానికి జరిగాడు.

'లేద్దామా' అనుకున్నాడు. లేవలేదు. బద్ధకం. పక్కగదిలోంచి ఆడవాళ్ళ మాటలు వినిపిస్తున్నాయి.

'ఆ అమ్మాయి గురించే...' మనసులోనే అనుకున్నాడు. 'భావన...ఎంత చక్కని పేరు ఆ అమ్మాయిది!'

ప్రకాశం ఆ అమ్మాయిని చూసి రెండు రోజులు కూడా కాలేదు. కానీ, ఆమె మీద అభిమానం మాత్రం ఏళ్ళతరబడి పెరిగినంతగా పెరిగిపోయింది అతని మనసులో.

'సరైన సమయంలో ఈ ఇంట్లో గది దొరకటం నా అదృష్టం' మళ్ళీ అనుకున్నాడు. మొన్న రాత్రినించీ ఏ యాభై సార్లో అనుకున్న అదే మాట. 'అయ్ మస్ట్ ట్రై. పేరుకే ప్రయత్నం గానీ, ఫలితం తథ్యమే' మనసుకి గట్టిగా ధైర్యం చెప్పుకున్నాడు.

'భావనలాంటి అమ్మాయిని భార్యగా పొందటం ఎంతదృష్టం! అలాటి అదృష్టమేదో రాసి పెట్టి ఉండబట్టే—సరిగ్గా ఇదే నెలలో రూమ్మేటు ట్రాన్స్‌ఫర్ రావటం, తను మరో సింగిల్ రూం వెతుక్కోవలసి రావటం, తనకి ఈ ఇంట్లో గది దొరకటం అన్నీ అలా జరిగాయి. లేకపోతే ఎవరో నడిపించినట్టు ఇక్కడికెలా వచ్చేవాడినీ?

* * *

ప్రకాశం ఆ గది అద్దెకి మాట్లాడుకుని పది రోజులయింది. గదిలోకి మకాం మార్చి నాలుగు రోజులయింది. మాట్లాడుకున్ననాడు ఆ ఇంట్లో పెళ్ళికెదిగిన ఒక అమ్మాయి ఉందని అతనికి తెలీదు. నాలుగు రోజులనాడు ఆ అమ్మాయి...భావన...ని చూసినప్పుడు ఆమెకి అంతటి వ్యక్తిత్వం, వాగ్ధాటి [illegible]

సరిగ్గా ఈ విషయాలు తెలిసినప్పుడే తనకి అత్యంత అనుకూలమయిన ఒక సమస్య కూడా ఆ అమ్మాయికి ఉందని తెలిసింది ప్రకాశానికి. దాంతో ఆతని మనసు ఆనందంతో తబ్బిబ్బయి పోయింది. అప్పుడే ఆతను తనకి సరయిన సమయంలో ఆ గది అద్దెకు దొరకటం గురించి సంతోషపడ్డాడు.

రెండు రోజులనాడు, అంటే ఆతనా గదిలో చేరిన రెండు రోజుల తర్వాత రాత్రి జరిగిన సంఘటన ఇది.

సాయంత్రం ఆఫీసునుంచి రాగానే స్నానం, టాయిలెట్ ముగించుకుని వీధినపడిన ప్రకాశం హోటలు మెతుకులు కొరికి గది చేరుకునేసరికి రాత్రి తొమ్మిది గంటలయింది. తలుపు తెరుచుకుని గదిలోకి వెళ్ళేసరికి, పక్క వాటాలోంచి గట్టిగా వినపడుతున్న గొంతులు ఆతడిని ఆకర్షించాయి. కుతూహలంగా చెవుల్ని అటు విసిరి, కుర్చీలో కూలబడ్డాడు.

"...బావ నీకు పనికిరాడంటావు?"

"పనికిరాడని కాదు నాన్నా...నాకు బావంటే ఇష్టంలేదు."

"అదే...ఎందుకు?"

"నాకు, ఉద్యోగంలేని మనిషిని చేసుకోవటం ఇష్టంలేదు."

"ఉద్యోగాలు చేసే వాళ్ళకన్న ఎక్కువగానే నిన్ను సుఖపెట్టగల ఆస్తి బావకి లేదూ?"

"అది నా కిష్టం లేదు. మగాడికి ఆస్తికన్న చదువు, ఉద్యోగాలే ఎక్కువ అర్హతలు నాన్నా! ఆస్తిమీద ఆధారపడి బావ మరీ సోమరిపోతుగా తయారయ్యాడు !..."

"భావనా. ."

"ఏమ్మా? మీ అన్నయ్య కొడుకునంటే నీకు కోపం వచ్చిందా? బంధుత్వాలు దగ్గరవ్వాలంటే పెళ్ళిళ్ళు చేసుకోనక్కర్లేదమ్మా. మనసుల్లో అపేక్షలుంటే చాలు."

"దీనికి చదువు చెప్పించి చెడగొట్టారు మీరే! ఇప్పుడదే మనకి ధర్మపన్నాలు చెప్తోంది చూడండి.."

"ధర్మపన్నాలు చెప్పటానికీ, బి. ఏ. చదవటానికీ సంబంధమేమిటమ్మా? అయినా నేనేం ధర్మపన్నాలు చెప్పట్లేదు. చేసుకోబోయేది నేను కాబట్టి నా కీ పెళ్ళి ఇష్టంలేదని చెప్తున్నానంతే!"

"చెప్తావే—నీకు ఒళ్ళు పొగరెక్కిపోయింది. అందుకే ఇష్టాయిష్టాలంటూ తెగవాగుతున్నావ్. ఇప్పుడే చెబుతున్నా—విను. నీకు మీ బావంటే ఇష్టమున్నా, మానినా, నాకుమాత్రం పాతికెకరాల మాగాణి, ఒకే కొడుకూ ఉన్న మా బావమరిది అంటే చాలా ఇష్టం. నువ్వు అవునంటే సంతోషంగా ఈ పెళ్ళి చేస్తాను. కాదంటావా, 'కూతురి పెళ్ళి దాని ఇష్టంలేకుండా చెయ్యాల్సి వచ్చిందే' అని విచారిస్తూ జరిపేస్తాను. ఏదేమయినా ఈ పెళ్ళి జరిపేదిమాత్రం ఖాయం. గుర్తుంచుకో!"

బర్రున కుర్చీ జరిగిన చప్పుడు.

'అభిరామయ్యగారు కుర్చీలోంచి లేచినట్లున్నాడు' అనుకున్నాడు ప్రకాశం, 'అంటే సంభాషణకి ఫుల్‌స్టాప్ పడిందన్నమాట !'

ఆ రాత్రి ప్రకాశానికి నిద్రపట్టలేదు. కళ్ళ ముందు భావన పీటం వేసుకు కూర్చుంది. 'ఉద్యోగంచేసే వాళ్ళంటే భావన కిష్టం. చదువు, సొంతభావాలు ఉన్న భావన అంటే నా కిష్టం. సో, నా ఇష్టమూ ప్లస్ భావన ఇష్టమూ ఈజ ఈక్వల్ టు...'

• • •

నీరెండ కరిగి పల్చబడి మాయమైపోయింది. ప్రకాశం మంచం మీదించి లేచి, దొడ్లోకి నడిచాడు. బావిలోంచి ఒక చాదెడు నీళ్ళు తోడుకుని ముఖంమీదగ పోసుకున్నాడు. చల్లగా...ప్రాణం హాయిగా అనిపించింది. తువ్వుతో మొహం రుద్దుకుంటూ ఓరగా పక్క ఇంటి గుమ్మంవైపు చూశాడు. భావన తన గది కిటికీ


## తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చలు మంచి విముక్తి పొందిన వేలకొలది రోగులు మంచి ప్రశంసలు అందించారు. ఈ గొప్ప ప్రశంసలు పొందటానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చం యొక్క రంగు మారిపోవటం మొదలవుతుంది. మరియు శీఘ్రంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా తినివేస్తుందో చూడండి. చిరాకు చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా చిరాకు చెంది ఉంటారు ఒక్కసారి దాని చూడండి ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈవైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)



## చెవుడు

దయచేసి మా స్పెషలిస్టును సంప్రదించి ఉచిత ప్రదర్శన పొంది మీ చెవుడికి సరిపడే వినికిడి సాధనకై సలహా పొందండి. వారు ఆడియోమీటరుతో మీ చెవులను పరీక్షించి మా దగ్గర గల DANAVOX - DENMARK శ్రవణ యంత్రములలో గల అనేక రకములలో మీకు తగినది నిర్ణయిస్తారు. ఇతరులకు కనిపించకుండ ధరించగల శ్రవణ యంత్రములు కూడా మా వద్ద కలవు. మీరు దానిని కొనవచ్చును, లేదా ఆర్డరు ఈయవచ్చును. మీ వినికిడి సాధనాలకు మరమ్మతు చేసి వెంటనే యివ్వగలరు. పాత వినికిడి సాధనాలను కొత్త వాటితో మార్చుకొనవచ్చును. ఈ క్రింది చోట్ల వారిని కలవండి :—

| | | | |
|---|---|---|---|
| 1. | విశాఖపట్టణము | హోటల్ పూర్ణ, డాబా గార్డెన్స్ | ప్రతి నెలా 15వ తారీఖున |
| 2. | కాకినాడ | ద్వారకా లాడ్జి, రాజా రామ్‌మోహన్‌రాయ్ రోడ్డు | ప్రతి నెలా 16వ తారీఖున |
| 3 | రాజమండ్రి | హోటల్ పంచవటి, మునిసిపల్ స్కూల్ ఎదురుగా | ప్రతి నెలా 17వ తారీఖున |
| 4. | తణుకు | హోటల్ మధుమతి, మైన్ రోడ్డు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకు | ప్రతి నెలా 18వ తారీఖున |
| 5. | విజయవాడ | వెల్‌కమ్ హోటల్, గాంధీనగర్ | ప్రతి నెలా 19వ తారీఖున |
| 6. | గుంటూరు | ఉడిపి శ్రీకృష్ణభవన్, రైల్వే స్టేషన్ రోడ్డు | ప్రతి నెలా 20వ తారీఖున |

దీనిని ఇంటిమేషన్‌గా భావించి మా ఆవసరాల నిమిత్తం మమ్ము సంప్రదించ గోరెదము. సంప్రదింపు వేళలు: ఉదయం 9—00 నుండి సాయంత్రము 6—00 గంటల వరకు అన్ని స్థలములలో ప్రతి రోజు.

## నియో మోడరన్ రేడియో అండ్ ఎలెక్ట్రానిక్స్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వా చే ఆమోదించబడినది.

లక్ష్మీనరసు మాన్షన్ 95, పార్క్‌లేన్, సికింద్రాబాద్-3.

ఫోన్: 76700

MAP

లోంచి కనిపించింది తల దువ్వుకుంటూ. ఆమె కట్టుకున్న చీరెనిబట్టి, బయటికి బయల్దేరుతున్నట్లే అనిపించింది ప్రకాశానికి. గబగబ మొహం కడుక్కుని లోపలికి నడిచాడు. పది నిముషాల్లో తల దువ్వుకుని, ముఖానికి స్నో, పౌడర్లు పట్టించి, బట్టలు తొడుక్కుని బయటపడ్డాడు. సందు చివరిదాకా నడిచి, కిళ్ళీ కొట్లో ఒక సిగరెట్ తీసుకున్నాడు. స్తంభానికి వేలాడుతున్న కొబ్బరితాడుతో సిగరెట్ అంటించుకు నిలబడ్డాడు. భావన ఇంకా బయటికి రాలేదు.

నిద్రపట్టని మొన్నటి రాత్రి ప్రకాశం మనసుని ఆలోచనలు మధించి వదిలాయి.

'భావనపై తండ్రి మాటల ప్రభావం ఎలా ఉండి ఉంటుంది? అభిరామయ్యగారి మాటల ధోరణి చూస్తే ఆరు నూరయినా—ఏది ఏమయినా, బావమరిది పాతికెకరాల మాగాణికే ఆయన తాళి కట్టేలాగే ఉన్నాడు. మరి భావన ఇష్టాయిష్టాలు? ఏం చేస్తుందామె? తండ్రి నిర్ణయానికే తల ఒగ్గుతుందా? ఆ పెళ్ళి ఇష్టంలేక ఏ ఆత్మహత్యో చేసుకుంటుందా?...'

ఊహ అక్కడిదాకా రాగానే వణికిపోయాడు ప్రకాశం.

'భావనలాటి అందాల రాశి ఆత్మహత్య చేసుకోవటానికి వీల్లేదు...ఇష్టంలేని పెళ్ళికి తలవంచి, జీవితాంతం కుమిలిపోయేందుకూ వీల్లేదు. తనేలాగయినా ఆమెని ఆదుకోవాలి.' తన పోస్టుగ్రాడ్యుయేషన్ చదువునీ, అసిస్టెంట్ లెక్చరర్ ఉద్యోగాన్నీ భావన కాదనదన్న నమ్మకం గట్టిగా ఏర్పడింది ప్రకాశం మనసులో.

'ఏది ఏమైనా తను తొందరపడి ఏదో ఒకటి చేయక తప్పదు. ఆలోచనల్లో కాలం గడిపేస్తూ తన నిర్ణయాన్ని వాయిదావేస్తూ పోతే, అటువైపు అభిరామయ్యగారి నిర్ణయమో, భావన నిర్ణయమో ముందుగా అమలు జరిగిపోవచ్చు. ఆయనగారి మాటలవేగం చూస్తే పురోహితుడికోసం కూడా ఆగకుండా పెళ్ళి చేసేట్టున్నాడు. అటువంటి బలవంతపు పెళ్ళి భావనకి జరగకూడదు.'

ఆలోచనల్లో తొందరపడ్డాక, ప్రకాశం ఒక నిర్ణయానికి వచ్చాడు. అతనికి కట్నాలమీద ఆశ లేదు. పెళ్ళి పేరుతో ఆడవాళ్ళని బానిసత్వానికి గురి చేయటమంటే అసహ్యం ఉంది. పెళ్ళాడిన ఆడదాన్ని సుఖపెట్టగల ఉద్యోగం ఉంది. పెళ్ళికాని అమ్మాయిని ఆకర్షించగల అందం ఉంది. అందుకే, తను ఒక అడుగు ముందుకువేసి, 'తనని పెళ్ళి చేసుకుంటానని' భావనకి చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

'అయితే ఇంతవరకూ ఆమెతో ఒక్కసారైనా మాట్లాడలేదు తను. అలాటిది ఒక్కసారే పెళ్ళి గురించి ఎలా మాట్లాడటం ? కానీ, నెమ్మదిగా పరిచయం చేసుకుని, చనువు పెంచుకునే వ్యవధి లేదు. కాబట్టి తప్పనిసరిగా తన అభిప్రాయం ఆమెకి చెప్పటమే కర్తవ్యం. ఆమె అయినా ఏమను కుంటుంది? తను వాళ్ళ ఇంట్లో అద్దెకు చేరాడని తెలుసు. తన ఉద్యోగం, చదువు కూడా తెలిసే ఉంటాయి.

మరోవైపు ఆమె అవసర పరిస్థితిలో ఉంది. మెతకదనం వహిస్తే ఇష్టం లేని పెళ్ళికి తలొంచాల్సి వస్తుంది. అలాటప్పుడు తను ఇచ్చే అవకాశాన్ని ఆమె కాదనదు.

ప్రకాశం ఆలోచనలు రకరకాల కోణాల్లో కొనసాగాక చివరికి ఆమెతో మాట్లాడాలనే నిశ్చయించుకున్నాడు. పర్యవసానమే ఈ ప్రయత్నం.

భావన ఇంట్లోంచి బయటకు రావటం చూసి, చేతిలో సిగరెట్ దూరంగా విసిరేశాడు ప్రకాశం. రెండు నిముషాల్లో ఆమె సందు చివరికి వచ్చింది. మలుపు తిరిగాక, తను కూడా ఆమెని ఫాలో అయ్యాడు ప్రకాశం. ఇద్దరూ బస్ స్టాప్‌లో నిలబడ్డారు.

అయిదు నిమిషాల ప్రయత్నం తరవాత నెమ్మదిగా నోరు కదిలించాడు ప్రకాశం.

"భావనగారూ!"

పక్కకి తిరిగి చూసింది భావన.

"నమస్తే. నా పేరు..." చెప్పబోయాడు ప్రకాశం.

"తెలుసు. మీరు మా ఇంట్లో కొత్తగా దిగారు కదూ !" పలకరింపుగా నవ్వింది భావన. ప్రకాశం మనసు సంకోచాలన్నీ తొలగిపోయి స్వేచ్ఛగా తయారయింది.

"అవును. మీరు గుర్తుపట్టలేరనుకున్నాను. గుర్తుపట్టేశారు. థాంక్స్" అన్నాడు.

"భలేవారే. ఒకటి, రెండుసార్లు చూస్తేనే మర్చిపోను నేను, ఎవర్నీ. అలాటిది నాలోజులుగా ఉంటున్న మిమ్మల్ని గుర్తుపట్టలేక పోవటమేమిటి!" అంది భావన.

"మీరు...ఏమీ అనుకోకపోతే మీతో కొంచెం మాట్లాడాలనుకుంటున్నాను."

"నాతోనా?" ఆశ్చర్యపోయింది కొద్దిగా భావన.


ఉచితం ! ఉచితం !!!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC PHARMACY (AW)
P.O. Katri Sarai (GAYA)

డా॥ పి.వి.కె.రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్యాక్-వైద్యాచార్య)
వివాహము కాకుండా వేయ నవసరము లేదు. దుర‌భ్యాస ములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ...

రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.

FOR A BETTER JOB
JOIN
CORRESPONDENCE COURSES

DIPLOMA & OTHER COURSES

- AIBM
- AMIBM
- C. A. (ENTRANCE)
- COMPANY SECRETARY (PREL)

- LL.B.
- M.Ed.
- TEACHER TRAINING
- LIBRARY MANAGEMENT
- APPLIED PSYCHOLOGY
- GIFTED CHILD EDUCATION

- BUSINESS MANAGEMENT
- BUSINESS & INDST. MGT.
- HOTEL MANAGEMENT
- EXPORT MANAGEMENT
- PERSONNEL MANAGEMENT
- ADVERTISING & P.R.
- SALES MANAGEMENT
- MARKETING MANAGEMENT
- ACCOUNTANCY

- JOURNALISM
- GOOD ENGLISH
- HOMOEOPATHY
- PRIVATE SECRETARY
- RAPID SHORTHAND
- PERSONALITY DEVELPMENT
- MEDICAL REPRESENTATIVE

Audio Visual-131

JOB GUIDANCE PROVIDED (FREE)
Few Scholarships are awarded to needy/bright students.
For details, send a self-addressed envelope to Director :
ACADEMY OF CAREERS GUIDANCE
4/177, Subhash Nagar, New Delhi-110027
Hony. Director : S. K. KAPOOR, B.Sc., M.A., M. Ed.,M. Phil.,M.I.H.,AMIBM

"అవును. అభ్యంతరమా?"

"లేదు. చెప్పండి."

ఇద్దరూ కలిసి బస్టాప్ దగ్గర్లో ఉన్న ఒక హోటల్‌లోకి నడిచారు. టిఫెన్‌కి ఆర్డరిచ్చి మొదలెట్టాడు ప్రకాశం.

"మీ పెళ్ళి సంగతి...ఎంతవరకు వచ్చింది ?"

ఉలిక్కిపడింది భావన. అర్థంకానట్లు అతడి కేసి చూసింది.

"మొన్న మీ ఇంట్లో మాటలు విన్నాను. వద్దనుకున్నా—అవి నా చెవుల్లో పడ్డాయి."

సిగ్గుతో భావన ముఖం దించుకుంది.

"నో... నో... మీరిందులో సిగ్గుపడాల్సిం దేమీలేదు. నిజానికి అంత ధైర్యంగా మీ మనసులో మాట చెప్పగలిగినందుకు మీరు గర్వ పడాలి. మీ వ్యక్తిత్వానికి నేను మిమ్మల్ని అభినం దిస్తున్నాను."

"అంత పెద్దమాటలు వద్దులెండి. నా మనసులో మాట కాబట్టే నేను ధైర్యంగా చెప్ప గలిగాను."

"ఆమాత్రం ధైర్యంమాత్రం ఎందరమ్మాయి లకి ఉంది?"

"అది నిజమేననుకోండి. కానీ, చెప్పిమాత్రం నేనేం సాధించగలిగాను? మా నాన్నగారు డబ్బుమీది ఆశకొద్దీ ఎలాగయినా ఈ సంబంధమే చెయ్యాలని పట్టుదలగా ఉన్నారు...."

"మీరు ఒక పని చేయరాదూ?"

"ఏమిటి?"

"మీ నాన్నగారు ఏదో ఒకటి చేసేలోగా మీ అంతట మీరే...మీకు నచ్చినవాడిని పెళ్ళి చేసేసుకోండి!"

ఫక్కుమని నవ్వింది భావన. చిన్నబుచ్చు కున్నాడు ప్రకాశం.

"అంత తేలికా అది? నాకు నచ్చినవాడంటూ ఎవరన్నా ఉండాలి, నన్ను చేసుకోవటానికి వెంటనే సిద్ధమవ్వాలి. అప్పుడుకదా. అసలింతవరకూ అలాటి వ్యక్తే నాకు తారసపడ్లేదు."

"పోనీ...ఇప్పుడు ఎదురయితే?"

"అంటే?"

"మీరు ఊహించే ఉంటారు. మీకు.... అభ్యంతరం లేకపోతే... నేను... నాకు.... మిమ్మల్ని చేసుకోవాలనుంది."

రెండు నిమిషాలసేపు స్థిరంగా అతనికేసి చూస్తూ ఉండిపోయింది భావన. తరవాత నెమ్మదిగా అడిగింది.

"ఎందువల్ల ?"

"ఎందుకంటే...మీ వ్యక్తిత్వం నాకు నచ్చింది గనక. మీరు ప్రస్తుతం అవసరంలోనూ ఉన్నారు గనక. మీరు కోరుకొనే విధంగానే నాకు చదువు, ఉద్యోగం ఉన్నాయి గనక."

గబగబ అన్నాడు ప్రకాశం. పేలవంగా నవ్వింది భావన.

"పెళ్ళంటే బొమ్మలాటకాదు ప్రకాశంగారూ! ఇంత తొందరపాటు నిర్ణయాలు తీసుకునే విషయం కాదది. నా వ్యక్తిత్వం మీకు నచ్చిందంటున్నారు. థాంక్స్. కానీ, నా అవసరాన్నిబట్టి మీరు నేను కుంటానంటే నేనెలా అంగీకరిస్తాననుకున్నారు. అదీ నా 'వ్యక్తిత్వం' మీకు తెలిసే? చదువు, ఉద్యోగం నేను చేసుకోబోయే మగవాడికి ఉండాల్సిన లక్షణాలు అన్నానే గానీ—చదువు, ఉద్యోగం ఉన్న ఎవరినయినా చేసుకుంటానన్లేదే!

ఏది ఏమైనా — పెళ్ళాడబోయే ఇద్దరూ పరస్పరం మంచి స్నేహితులై ఉండాలి ముందు. అదీ నా కోరిక. అంచేత, నాతో స్నేహానికి పనికి రాకపోయిన మా బావని ఎలా చేసుకోలేనో— ఏపాటి పరిచయమూలేని మిమ్మల్నీ అలాగే అంగీకరించలేను. మీ ఆదర్శాభిప్రాయానికిమాత్రం కంగ్రాచ్యులేషన్స్" అంది.

ఊహించని ఈ జవాబు ప్రకాశం మీద గట్టి దెబ్బ తీసింది. తను ఎన్నో కథల్లో చదివాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న అమ్మాయి— ఏ ఎదురింటి అబ్బాయో వచ్చి పెళ్ళి చేసుకుంటా ననగానే చటుక్కున అంగీకరిస్తుందే! మరి ఏమి టీమె వైఖరి?

"అంటే, ఒకవేళ మీ నాన్నగారు బలవంతంగా మీ బావనే తీసుకొచ్చి మీకు పెళ్ళిచేసినా మీరు సిద్ధమే గానీ—ఈపాటి ముందడుగు వెయ్యలే నంటారు?" తీవ్రంగా అడిగాడు.

"ఆ మాటలు నేననలేదు. కానీ, మా బావతో బలవంతపు పెళ్ళి ఎలా నా కిష్టంకాదో, మీ సానుభూతి నంగీకరించి, మీ ఆదర్శాలకి జోహార్లు చెబుతూ చేసుకునే పెళ్ళీ అలాగే నా కిష్టంలేదు. అది ముందడుగనీ నే ననుకోవటంలేదు.

మీ రసలు ఎవరో, మీ గుణగణాలు, అభి రుచులు ఎలాటివో ఏమీ తెలీకుండా వచ్చి పెళ్ళి చేసుకోమనగానే ఎలా ఒప్పుకుంటా ననుకున్నారండీ? నాలుగు రోజులు మా ఇంట్లో అద్దెకుండగానే నేను ఒప్పేసుకుంటా ననుకున్నారా?" భావన మాటల్లోనూ కోపం వ్యక్తమయింది.

"ఎనీవే, ఇదేనా మీరడగదల్చుకున్న మాట?" సీరియస్‌గా అంది.

"అవును."

"అయితే జవాబు వినండి. నా భవిష్యత్తు గురించి మీకేం ఆలోచన అక్కర్లేదు. మా బావని తప్పించుకునేందుకై ఎదురయిన ఎవరో ఒకరిని చేసుకోవాలన్న తపన నాకులేదు. దయచేసి అలాంటి ఆలోచన ఉంచుకోకండి. అవతల సినిమాకి మా స్నేహితురాలు ఎదురు చూస్తూ ఉంటుంది. వస్తా. థాంక్యూ ఫర్ టిఫిన్ అండ్ కాఫీ."

కప్పు టేబుల్‌మీద పెట్టేసి లేచి బయటికి నడిచింది భావన.

'డర్టీ ఫెలో ! ఎంత పొగరు. ఆడదిగా పుట్టా ల్సింది కాదు. తనే అందమయిందనీ, తనకే సొంత ఆలోచనలూ, నోరూ ఉన్నాయని గర్వం గాబోలు! ఇంత నోరున్న ఆడది జీవితంలో తప్పకుండా దెబ్బ తింటుంది !"

మనసులోనే ఆమెని తిట్టుకుంటూ, బిల్లు చెల్లించి బయటికొచ్చాడు, అంతకుముందుదాకా ఆమె అందాన్నీ, ఆమె వ్యక్తిత్వాన్నీ, ఆమె వాగ్ధాటినీ మనసారా మెచ్చుకున్న ప్రకాశం. 'ఆమె మాటల్లో ఔచిత్యం ఉందనీ, తను ఇప్పుడయినా నెమ్మదిగా ఆమెతో సాన్నిహిత్యం పెంపొందించు కుంటే ఆమెని కొన్నాళ్ళ తరవాత అయినా చేపట్టే అవకాశం లేకపోలేదనీ' గ్రహించే స్థితికి అతని మగ మనసు ఎదగలేదు మరి ! ★


# మీకుపయోగించే మంచి పుస్తకాలు

1. దైవదర్శని:- దైవాన్ని పొందిన 59 మంది సిద్ధులు, మనబాధల విముక్తికి, జీవితసుఖాలకు తెలిపినదైవ రహస్యాలు. ధర రూ. 10.
2. మానసికశక్తులు:- మనలో మరుగుపడిన ఆకర్షణశక్తి, దివ్యదృష్టి, సమ్మోహన, మెస్మరిజం సులువుగా నేర్చుకొనే పద్ధతులు. రూ. 5.
3. మంత్రశక్తి:- మంత్రాలను గరించిన అనేక అద్భుత మహిమలు, వాటిని సులువుగా నేర్చుకొనే సాధన మార్గాలు. రూ. 5.
4. మీ స్వప్నఫలితాలు:- జరగబోయేవి కలల్లో సాంకేతికంగా కనబడతాయి. ఇది ఆ ఫలితాలను తెల్పే స్వప్నాల డిక్షనరీ. రూ. 5.
5. చేతిపనులు:- పర్యాటకు, సంపాదనకు, నిత్యజీవితానికి ఉపయోగించే ఎన్నో రకాలు సులభంగా చేసుకొనే పద్ధతులు. రూ. 5.
6. వ్యవహారదర్శిని:- వివిధ నిత్యవ్యవహార జాగ్రత్తలు, పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, వ్రాసేపద్ధతులు, నమూనాలు వగైరా. రూ. 10.
7. అద్భుత హాస్యకథలు:- మీరు కులాసాగా నవ్వటానికీ, ఇతరులను నవ్వించి ఆకర్షించుటకు అనేక చిన్న హాస్యకథలున్నాయి. రూ. 5.
8. జీవితరహస్యాలు:- మీ దాంపత్య జీవితాన్ని పరిపూర్ణ ఆనందమయంగా మార్చే అనేక దివ్యకామ సూత్రాలు. రూ. 5.
9. యువతి:- స్త్రీల సంసారజీవితాన్ని సుఖంగా మార్చే అతికుతూహలమైన వారిప్రత్యేక కామసూత్రాలు. వెల రూ. 5.
10. సంతానము:- కామసుఖాలు అనుభవించుచుకూడ అవసరంలేనపుడు గర్భం రాకుండా 70 నవీనమార్గాలు. ధర రూ. 5.
11. రసికప్రియకథలు:- చదివినకొలది చదవాలనిపించే, అతి ఆనందదాయకమైన అనేక వినోద శృంగార కథలు. రూ. 5.
12. విద్యువైద్య విధానాలు:- అన్నిరకాల రోగాలకు రోగలక్షణాలు, వాటినివారణకు ఐదురకాల ప్రఖ్యాతవైద్యులు చెప్పిన, ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, యూనానీ, హోమియో మందులు. వాటిని వాడే విధానాలు. అవసరానికి ఆదుకొనే ఇది మీ యింట్లోఉండాలి. రూ. 16.
13. ఆహారవైద్యము:- మనఆహారాలలో మందులుసహజంగావున్నాయి. ఏరోగానికేమి తినాలో తెలిపే ఆహారవైద్య విధానాలు. ధర రూ. 10.
14. మూలికావైద్యము:- ఇంట్లో దొరికే మరియాలు, జీలకర్ర, అల్లం, వెల్లుల్లి వగైరా మూలికలతో వివిధరోగాల సులభవైద్యవిధానాలు. రూ. 10.

రూ. 20, ఆపైవిలువ ఆర్డర్లకు వి. పి. పోష్టుఖర్చులు చేరెం. అంతకన్నా తక్కువ ఆర్డర్లకు పోష్టుఖర్చు రూ. 4, అదనము. దేశ్‌సేవాప్రచురణాలు, 5/3 ఆకేడి, పంజాగుట్ట కాలనీ, హైదరాబాదు-4 కు ఉత్తరం వ్రాస్తే మీకు కావల సినపుస్తకాలు వి.పి. పోష్టుద్వారా పంపబడును. మర్చిపోకుండా మీకావలసినపుస్తకాలకు వెంటనే వ్రాయండి.